తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని లేక

జయశంకర్ భూపాలపల్లి మే 29(వుదయం ప్రతినిధి) ఎన్నికలకు ముందు తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేక రాసినట్లు తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర నాయకుడు ఆయుభోద్దీన్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు కాంగ్రెస్ పార్టీ 2023 సంవత్సరం అసెంబ్లీ ఎన్నికలలో మేనిఫెస్టోలో ప్రవేశపెట్టిన విధంగా తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం తో పాటు పెన్షన్ సౌకర్యం కల్పిస్తామని 6 గ్యారంటీ హామీలలో హామీ ఇవ్వడం జరిగిందని అన్నారు ప్రభుత్వం మేనిఫెస్టో ప్రకారం అనేక హామీలను నెరవేరుస్తూ ప్రజా పాలన కొనసాగిస్తున్నందుకు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి గుర్తింపు కార్డులు జారీ చేయాలని సంక్షేమ పథకాలలో ఉద్యమకారులకు అవకాశం కల్పించాలని తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ఉద్యమకారులను ఆదుకోవాలని తెలంగాణ ఉద్యమకారులకు ఉచిత బస్సు పాస్ రవాణా సౌకర్యం కల్పించాలని లేక లో విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల నాయకులు కలికోట దేవేందర్, సట్ల సత్యనారాయణ,తోపాటు పలురు నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా జన పోరాట సమితి ద్వితీయ వార్షికోత్సవ సభ

హనుమకొండ, మే 29(వుదయం జిల్లా ప్రతినిధి) : జన పోరాట సమితి ద్వితీయ వార్షికోత్సవ సమావేశం వర్ధన్నపేట మండలం కట్రియాల గ్రామంలో వర్ధన్నపేట నియోజక వర్గ ఇంచార్జి మొండెడ్ల రమేష్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి జన పోరాట సమితి వ్యవస్థాపకులు బొడ్డు భరత్ ప్రధాన కార్యదర్శి దేవి సాంబరాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఉచిత విద్య వైద్యం ఉద్యోగం ఇవ్వాలని ప్రభుత్వాలను కోరారు. ఈ ముడు మాత్రమే ప్రజలకు అందించాలని అన్నారు. ఉచిత పథకాల వల్ల అభివృద్ధి జరగదని ఆ సంక్షేమ పథకాలకు పెట్టే బడ్జెట్ విద్య వైద్యం నికి పెట్టి అందరికి నాణ్యమైన విద్య మెరుగైన వైద్యం అందించాలని ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగం కల్పించాలని అన్నారు. అడ్డగోలుగా ఉచిత వథకాల ప్రవేశపెట్టవద్దు అని కోరారు. ఈ కార్యక్రమంలో %వీణ% షాభిమ్, కే. సమ్మయ్య, వంశీ, మండే కొమ్మల్లు, సంజీవ, యస్వీన్, వెంకట్, రాజశేఖర్, రాజేందర్, మల్లికార్జున్, కృష్ణ రెడ్డి, సుమలత, రాధికా, కొమురమ్మ, లావణ్య, సబిత, రాజేశ్వరి, విజయ, కవిత, సుగుణ, మాదవి, స్నేహాలతా, రజిత, తదితరు పాల్గొన్నారు.

సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకుందాం : ఎమ్మెల్యే బొజ్జు

ఖానాపూర్, మే 29(వుదయం విలేకరి) ఖానాపూర్ నియోజకవర్గం, ఉట్నూర్ మండలం, ఆదివాసీల సంస్కృతి సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు ఇతరులకంటే బిన్నంగా ఉంటాయని, ఆర్ఎస్ఎస్ – బీజేపీ ఆదివాసీలను తప్పుదోవ పట్టించి కుట్ర పన్నుతుందని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జరిగిన తెలంగాణ ఆదివాసీ బునియాధి కార్యకరత్త సమావేశంలో జిల్లా ఇంచార్జి మంత్రి వర్యులు సీతక్క తో కలసి అయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బీజేపీ, ఆర్ఎన్ఎన్ ఆదివాసుల సంస్కృతి సంప్రదాయాలను విచ్ఛినం చేసి నూతన సంస్కృతినీ వారిలో చొప్పించే ప్రయత్నం జరుగుతుందని, ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండి కుట్రలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగమే అన్నింటి కన్నా సర్వోత్తమైనదని పేర్కొన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డా బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని రద్దు చేయడానికి బీజేపీ పూనుకుందని, రాజ్యాంగ రక్షణకై ప్రతి ఒక్కరూ పోరాడాలన్నారు.కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగాన్ని కాపాడడానికి పోరాడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ్వరావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే ఆది నారాయణ, ట్రైకార్ చైర్మన్ బెల్లయ్య నాయక్, ఏఐసీసీ జాతీయ ట్రైనింగ్ కన్వీనర్ రాహుల్, జీసిసి చైర్మన్ తిరుపతి,అదిలాబాద్ మాజీ ఎంపీ సోయం బాపురావు, నియోజకవర్గ ఇంచార్జీలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వరి పంట చేతి వచ్చే రైతన్న కంట తడి తెచ్చే

-నెలలు గడిచిన వరి ధాన్యం కొనుగోలు శూన్యం

-అధికారుల జడలేక ఇబ్బందుల్లో ఎదుర్కొంటున్నట్టు రైతన్నలు ఆవేదన

అందోల్ , వరి పంట చేతికి వచ్చే రైతన్న కంటతడి తెచ్చే నెలలు గడిచిన వరి ధాన్యం కొనుగోలు చేయకపోవడంతో వర్షాలకు తమ పంట పూర్తిస్థాయిలో నష్టం వాటిల్లుతున్నట్లు రైతన్నలు తమ పంట తమ ముందే నీటి పాలు కావడంతో మెదక్ జిల్లా అల్లాదుర్గం మండలంలోని గడి పెద్దాపూర్ గ్రామంలో గురువారం రైతన్నలు అందరూ కలసి నేషనల్ హైవే 161 వన్ జాతీయ రహదారి దిగ్బంధం చేశారు. భారీ స్థాయిలో వాహనాలు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. అనంతరం స్థానిక పోలీసులకు సమాచారం అందడంతో అక్కడికి చేరుకొని రైతన్నలతో రాస్తారోకో విరమించేలా తమవంతుగా సహాయ సహకారాలు అందిస్తామని ఈ విషయంపై స్థానిక తహసీల్దార్ అధికారులతో సంభాషణ చేస్తామని హామీ ఇచ్చారు. దానితో రైతన్నలు రాస్తా రోకో విరమించేలా చేశారు.

గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే అభివృద్ధి పనులు

-మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు

లక్షెట్టిపేట, మే 29 (వుదయం ప్రతినిధి): గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రారంభించిన అభివృద్ధి పనులను ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు పరిశీలిస్తూ ప్రజలను మభ్యపెడుతున్నారే కానీ కొత్తగా చేసింది ఏం లేదని మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు అన్నారు. గురువారం మున్సిపాలిటీలోని ప్రభుత్వ ఆసుపత్రి, ఇంటిగ్రేటెడ్ మార్కెట్ యార్డ్, మినీ స్టేడియంను పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక ఐబీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ....ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఆరుగ్యారంటీల హామీతో అధికారంలోకి వచ్చి నెలలు గడుస్తున్న హామీలను మాత్రం నెరవేర్చడం లేదన్నారు. రైతులను వడ్లలో కోత, కరెంటు కూడా ఇష్టం వచ్చేటట్లు తీస్తున్నారు అని, ప్రజలు అన్ని గమనిస్తున్నారని అన్నారు. నిజానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన తులం బంగారం, రూ. 2500, నిరుద్యోగ భృతి, పెరిగిన పెన్షన్, రైతు భరోసా, రైతు భీమా పథకాలు ఎందుకు అమలు చేయడం లేదో ప్రేమ్సాగర్ రావు చెప్పాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి, ఇంటిగ్రేటెడ్ మార్కెట్,అంబేద్కర్ చౌరస్తా నుంచి గోదావరి వరకు రోడ్, పలు సీసీ రోడ్లు, సెంట్రల్ లైటింగ్,కమ్యూనిటీ హాల్స్ కు నిధులు ఇవన్నీ బీ ఆర్ ఎస్ ప్రభుత్వం చేయలేదా అని సూటిగా ప్రశ్నించారు. రాబోయే రోజుల్లో మళ్లీ బీఆర్ఎస్ జెండా ఎగరవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీ ఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ రావు, మాజీ మున్సిపల్ చైర్మన్ నల్మాస్ కాంతయ్య, మాజీ వైస్ చైర్మన్ పోడేటి శ్రీనివాస్ గౌడ్ పట్టణ అధ్యక్షులు పాదం శ్రీనివాస్, మండల అధ్యక్షులు చుంచు చిన్నయ్య, మాజీ డిసిఎంఎస్ చైర్మన్ తిప్పని లింగయ్య, కేతిరెడ్డి శ్రీనివాసరెడ్డి, మైనార్టీ నాయకులు చాంద్, అన్వర్ ఖాన్, సయ్యద్ జావిద్, ఇంతియాస్ ఖాన్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కేబుల్ టీవీ ఆపరేటర్లు నూతన కమిటీ ఎన్నిక

బెల్లంపల్లి, మే29 (వుదయం ప్రతినిధి) లక్షేటిపేట,దండేపల్లి,హాజిపూర్, జన్నారం 4 మండలాల ఎస్ఎస్సి కేబుల్ ఆపరేటర్ల సమావేశం గురువారం లక్షేటిపేట లో నిర్వహించారు ఈ సమావేశంలో నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది గౌరవ అధ్యక్షులు: పిల్లి మనికుమార్ అధ్యక్షులు: గోళ్ళ రాయమల్లు, ఉపాధ్యక్షులు : బండి రాజన్న, ప్రధాన కార్యదర్శి: దుంపటి కుమార స్వామి సహాయ కార్యదర్శి :యాదగిరి సత్యం కోశాధికారి మూల బుచ్చ గౌడ్, ప్రచార కార్యదర్శి: దాసరి తిరుపతి, సలహాదారులు: ముచ్చకుర్తి రాజయ్య ,దాసరి దామోదర,గంగారపు సాగర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో లక్షేటిపేట దండేపల్లి హాజిపూర్ జన్నారం,మండల కేబుల్ ఆపరేటర్లు పాల్గొన్నారు

వరి ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను వేగవంతం చేయాలి..

వర్షాల కారణంగా తడిసిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వం ఎలాంటి షరతులు లేకుండా కొనుగోలు చేయాలి...

జగిత్యాల మే 29 (వుదయం ప్రతినిధి) గత కొన్ని రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలతో జగిత్యాల నియోజకవర్గంలోని బీర్పూర్ మండలంలో కొనుగోలు కేంద్రంలో తడిసిన వరి ధాన్యాలు పరిశీలించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డాక్టర్ బోగ శ్రావణి ఈ సందర్భంగా డాక్టర్ బోగ శ్రావణి మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోళ్లలో జాప్యంతో రైతులు అరిగోషాలు పడుతుంటే అకాల వర్షాలకు దాన్యం తడిసి ముద్దయి కన్నీళు పెట్టుకుంటే ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకుండా వారిని ఆదుకోకపోవడం దారుణమన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఏలాంటి ప్రోత్సాహం లేకున్నా రైతులు కష్టపడి పంట పండిస్తే సకాలంలో కొనుగోలు చేయలేని దుస్థితిలో ప్రభుత్వం ఉందని తడిసిన ధాన్యాన్ని ఎలాంటి షరతులు లేకుండా వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో బీర్పూర్ మండల ఇంచార్జ్ పాత రమేష్ ఘర్షకుర్తి రమేష్ బండారి రవి ప్రభాకర్ రెడ్డి తాటి తిరుపతి ప్రశాంత్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

10 సప్లమెంటరీ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి.

జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్.

కోదాడ నూర్యాపేట మే 29(వుదయం) వదో తరగతి సప్లిమెంటరీ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పదవ తరగతి సప్లమెంటరీ పరీక్షలు జూన్ 3 నుండి 13 వరకు ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12:30 వరకు నిర్వహిస్తామని, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలికలు)సూర్యాపేట నందు 220 మంది విద్యార్థులు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలురు) కోదాడ నందు 220 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నట్లు తెలిపారు. పరీక్షలు జరిగే సమయంలో పరీక్ష కేంద్రాలకు దగ్గరలో ఉన్న జిరాక్స్ సెంటర్ లను మూసి వేపించాలని సూచించారు.పరీక్షల నిర్వహణలో ఎలాంటి తప్పులు దొరలకుండా నిర్వహించాలని,మాల్ ప్రాక్టీస్ అవకాశం లేకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు.

ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రి తుమ్మల

మే 29 దమ్మపేట, (వుదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం దమ్మపేట గ్రామంలో ఎన్టీఆర్ విగ్రహాన్ని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ 40 సంవత్సరాలుగా రాజకీయాల్లో ఉన్నాను అంటే అది ఎన్టీఆర్ పెట్టిన బిక్షనని ఆ మహానుభావుడని అప్పటికి మర్చిపోనని అదేవిధంగా మాజి ఎమ్మెల్యేలు తాటి వెంకటేశ్వర్లు మెచ్చ నాగేశ్వరరావు నేను ఏ న్ని పార్టీలు మారినా తెలుగుదేశం పార్టీ నుంచి వచ్చిన వారమేనని ఆయన అన్నారు అదేవిధంగా ఎకరం ఉన్న రైతు కూడా సుఖంగా ఉండాలని నా ధ్యేయమని మీరిచ్చిన అవకాశంతో 10 గ్రామానికి రోడ్లు త్రాగునీరు రావడం జరిగిందని రాబోయే రోజుల్లో కూడా నాకంటూ ఏమి చేసుకోనని పేద ప్రజల సంక్షేమమే నా ధ్యేయమని ఆయన అన్నారు అదేవిధంగా ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ చేయడం చాలా సంతోషంగా ఉందని మీ అవకాశా నాకు ఇచ్చిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా చేతులెత్తి నమస్కరిస్తున్నారని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు, మచ్చా నాగేశ్వరరావు, కట్రం స్వామి దొర, కె వి సత్యనారాయణ, కొయ్యల అచ్యుతరావు, వలి పాషా, గడ్డిపాటి సత్యం, ఎర్రా వసంతం, తెలుగుదేశం అభిమానులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

భారీ వర్షానికి గోడకూలి మేకలు మృతి

మరికల్ మండల మే29 (వుదయం ప్రతినిధి) కేంద్రంలోని వారం రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు ఎస్సీ కాలనీలో కొండేటి తిమ్మయ్య సంబంధించిన కాంపౌండ్ గోడకూలి ఆరు మేకలు మృతి చెందాయి గురువారం జిల్లా కాంగ్రెస్ నాయకులు సూర్య మోహన్ రెడ్డి సందర్శించి తహసిల్దార్ దృష్టికి తీసుకువెళ్లారు వెంటనే వాళ్ళు స్పందించి ఆర్ఐ పంచనామా రాసుకొని వెళ్లి ప్రభుత్వం తరపున పరిహారం త్వరలో అందేలా చేస్తామని ఆయన అన్నారు పేద కుటుంబం అయినందుకు వెంటనే ప్రభుత్వం స్పందించి ఆర్థిక సాయం చేయాలని కాంగ్రెస్ నాయకుడు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు హరీష్ కుమార్ కాంగ్రెస్ నాయకులు రామకృష్ణారెడ్డి అశోక్ మొగులప్ప తిరుపతయ్య పో లాముని రామకృష్ణ మాజీ ఎంపిటిసి గోపాల్ కృష్ణ అంజిలప్ప కిష్టప్ప తో పటు అధిక సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

డల్లాస్ లో జరుగు బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ ను విజయవంతం చేయాలి

మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు

పర్వతగిరి మే29 (హృదయం ప్రతినిధి) : డల్లాస్ లో జరుగు బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ ను విజయవంతం చేయాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పిలుపునిచ్చారు. అమెరికాలోని టెక్సాస్ రాష్ట్ర రాజధాని ఆస్టిన్ లో నిర్వహించిన ఎన్ ఆర్ ఐల సన్నాహక సమావేశ%శీ%లో ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డితో పాటు టిఆర్ఎన్ పార్టీ ఎన్ఆర్ఐ లు హాజరై ప్రసంగించారు.ఈ సందర్భంగా మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ , బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు అమెరికా లో వివిధ రాష్ట్రాలలో సన్నాక సమావేశాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. రానున్న రెండు రోజుల్లో హ్యూస్టిన్ , వాషింగ్టన్,డెలవేర్ ,కాలిఫోర్నియా మరియు డల్లాస్ లో సన్నాహక సభలుఅమెరికా లోని డల్లాస్ తలాస్నగరంలోని డాక్టర్ పెప్పర్ ఏరియాలో జూన్ 1 వ తేదీన బిఆర్ఎస్ రజతోత్సవ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. కెసిఆర్ నాయకత్వంలో బిఆర్ఎస్ పార్టీని ఏర్పాటు చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి అభివృద్ధి చేసిన ఘనత కేవలం బిఆర్ఎస్ పార్టీకి దక్కుతుందన్నారు.నాడు రాష్ట్ర సాధనలో నేడు తెలంగాణ అభివృద్ధిలో అమెరికాలో ఉంటున్న తెలుగు ప్రజల సహకారం చాలా గొప్పది అని కొశనియాడారు.విదేశాలలో ఉంటున్న తెలంగాణ పౌరుల సహకారంతో తిరిగి బీఆర్ఎస్ పార్టీ మళ్లీ అధికారంలోకి వస్తుంది తెలంగాణను అభివృద్ధి చేస్తుంది అని తెలిపారు. ఈ సన్నాహక సభలో భాగంగా అమరికా సంయుక్త రాష్ట్రాల్లోని ప్రధాన నగరాల్లో ఎక్కడ చూసిన బిఆర్ఎన్ కి గ్లోబల్ ఎన్ ఆర్ ఐలనండడినెలకొన్నది.తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం బిఆర్ఎస్ రజితోత్సవాలలో నైతిక కాలంలో జరిపేందుకు సన్నహాలు చేస్తున్నారు. ఈ సభకు 300 మంది ప్రజాప్రతినిధులు హాజరయ్యారు .

నకిలీ విత్తనాలను అరికట్టేందుకు జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక నిఘా...

బక్రీద్ సందర్భంగా భద్రత పరమైయన ఏర్పాట్లు పూర్తి చేయాలి...

విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులకు సిబ్బందికి ప్రశంస ప్రోత్సాహకాలు...

నెలవారీ క్రైమ్ మీటింగ్ లో జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్

జగిత్యాల మే 29 (వుదయం ప్రతినిధి) జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ అధ్యక్షతన నేరాల సమీక్ష సమావేశం నిర్వహించారు ఈసమావేశంలో డీఎస్పీలు సిఐ లు వివిధ పోలీస్ స్టేషన్ల నుంచి ఎస్ఐలు విచ్చేశారు ఈ సమావేశంలో ప్రధానంగా ఎస్సీ ఎస్టీ కేసుల పురోగతి జిల్లా వ్యాప్తంగా నమోదైన తాజా నేరాల విశ్లేషణ నేర నివారణకు తీసుకోవాల్సిన ముందస్తు చర్యలు సీసీటీవీ వ్యవస్థల ప్రాముఖ్యత వాటి నిర్వహణ రాత్రి గస్తీ వ్యవస్థను మరింత బలోపేతం చేయడం మహిళల భద్రతపై రోడ్డు ప్రమాదాల నివారణ డ్రగ్స్ అసాంఘిక కార్యకలాపాలపై తీసుకోవాల్సిన చర్యలపై ఎస్సీ అధికారులతో చర్చించారు అనంతరం ఎస్సీ మాట్లాడుతూ ఇప్పటి వరకు నమోదైన కేసులలో నాన్ గ్రేవ్ కేసులు గ్రేవ్ కేసుల విషయంలో తీసుకోవలసిన చర్యలు గురించి అధికారులకు వివరించారు గుర్తు తెలియని మృతదేహాలు దొరికినప్పుడు కేసు నమోదు చేయగానే వెంటనే ఫోటోలు సీసీటీఎన్ఎస్ లో అప్లోడ్ చేయాలని సూచించారు దీని ద్వారా ఎక్కడైనా మిస్సింగ్ పర్సన్ ఉంటే రాష్ట్ర వ్యాప్తంగా గుర్తించి మిస్సింగ్ కేసులను ఛేదించవచ్చని సూచించారు ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రతి రోజూ డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లు వాహన తనిఖీలు నిర్వహించాలని బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే ప్రాంతాలపై నిఘా ఉంచాలని వారి పై కేస్ లు నమోదు చేయాలన్నారు జిల్లాలో గంజాయి మత్తు పదార్థాలు పూర్తి స్థాయిలో నిర్ములించేందుకు జిల్లా పోలీస్ యంత్రంగం ప్రత్యేక ప్రణాళికలను ఏర్పాటు చేసుకొని మండలాల్లో గ్రామాల్లో నిత్యం తనిఖీలు నిర్వహించాలన్నారు రాబోవు బక్రీద్ సందర్భంగా జిల్లాలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గోవుల అక్రమ రవాణా గోవధను నివారించేందుకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులను ఆదేశించారు సంతలో కొనుగోలు చేసిన పశువులకు సంబంధిత పశు వైద్యాధికారిచే ఆరోగ్య రవాణాకు అనుమతి పత్రాలు కలిగి ఉండాలని సూచించారు గోవుల రవాణా జరిగే ప్రాంతాల్లో నిరంతరం నిఘా ఉంచాలని అక్రమంగా గోవులను రవాణా చేస్తున్నారనే సాకుతో బృందాలుగా ఏర్పడి అల్లర్లకు కారణమయ్యే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు నకిలీ విత్తనాలను అరికట్టేందుకు జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక నిఘాలి జిల్లా పరిధిలో నకిలీ విత్తనాలు ఎరువులు విక్రయాలకు పాల్పడే విక్రయదారులపై చట్టపరంగా చర్యలు తీసుకోవడంతో పాటు క్రిమినల్ కేసులను నమోదుచేయాలని అదికారులను ఆదేశించారు గతంలో నకిలీ విత్తనాలను అమ్ముతూ పట్టుబడ్డ వారి వివరాలను సేకరించాలని సూచించారు ముఖ్యంగా గోదావరి నది పరివాహక రైతులకు నకిలీ పత్తి విత్తనాలు గురించి అవగాహన కల్పించాలని సూచించారు నకిలీ విత్తనాల నివారణ కోసం స్పెషల్ టాస్క్ ఫోర్స్ టీం ఏర్పాటు చేయడం జరిగిందని ఈ యొక్క టీం జిల్లాలో వ్యవసాయ అధికారులను సహాయంతో అన్ని ఎరువుల దుకాణంలో తనిఖీ చేయడం జరుగుతుందని తెలిపారు గ్రామాల్లోకి వచ్చి ఎవరైనా విత్తనాలు అమ్మితే కొనుగోలు చేయ వద్దని వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్లకు వ్యవసాయ అధికారులకు తెలపాలని లేదా డయల్ 100 కాల్ చేసి తెలిపినచో చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారులు తిరుపతి నాయక్ శ్రీనివాస్ లతో ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి నకిలీ విత్తనాలను అరికట్టడానికి వాటిని గుర్తించడానికి తీసుకోవలసిన చర్యల గురించి వివరించారు పెద్ద హనుమాన్ జయంతి ఉత్సవాలు ప్రశాంతంగా జరగడంలో విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీస్ అధికారులను సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి ప్రశంసా పత్రాలు అందజేశారు ఈసమావేశంలో అదనపు ఎస్పి భీమ్ రావు డిఎస్పిలు వెంకట రమణ రఘు చంధర్ రాముల రంగారెడ్డి డిసిఆర్బి ఎస్బిఐ ఐటీ కోర్ సిసిఎస్ ఐటి కోర్ ఇన్స్పెక్టర్ లు శ్రీనివాస్ ఆరిఫ్ అలీ ఖాన్ రఫీక్ ఖాన్ శ్రీనివాస్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ వేణు సర్కిల్ ఇన్స్పెక్టర్లు వేణుగోపాల్ రామ్ నర్సింహారెడ్డి రవి అనిల్ కుమార్ కృష్ణ రెడ్డి సురేష్ ఎస్ఐ లు డిసిఆర్బి ఐటీ కోర్ సిబ్బంది పాల్గొన్నారు

కోరుట్లలో బిజెపి నేతల సంబరాలు...

-ఎంపీ అరవింద్ చొరవతో ఈ విద్యా సంవత్సరం నవోదయ తరగతులు ప్రారంభం..

కోరుట్ల మే 29 (వుదయం ప్రతినిధి) నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో నిజామాబాద్ జగిత్యాల జిల్లాల్లో రెండు జవహర్ నవోదయ విద్యాలయాల ఏర్పాటుకు కేంద్రం ఆమోదం తెలిపిన సంగతి తెలిసిందే కాగా ఇటీవల నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ ఎట్టి పరిస్థితుల్లో ఈ విద్యా సంవత్సరం నుంచి తరగతులు ప్రారంభించాలని నవోదయ అధికారులను ఆదేశించారు ఇందులో భాగంగా విద్యాలయాల శాశ్వత తాత్కాలిక స్థలాలకు సంబంధించి అవసరమైన చర్యలు ప్రారంభించాలని నవోదయ విద్యాలయ సమితి డిప్యూటీ కమిషనర్ గోపాలకృష్ణ లేఖ రాశారు జగిత్యాల జిల్లాలో శాశ్వత భవన నిర్మాణానికి కోరుట్ల మండలం శివారులో గల సర్వే నెంబర్ 923 లో తాత్కాలిక వసతి కొరకు కోరుట్ల పట్టణంలోని అల్లమయ్య గుట్టలో గల బీఎస్సీ హానర్స్ అగ్రికల్చర్ కాలేజ్ సోషల్ వెల్ఫేర్ బాయ్స్ హాస్టల్ ఎంపిక చేయబడ్డాయని ఆయన లేఖలో పేర్కొన్నారు జిల్లా అధికారులతో సమన్వయం చేసుకొని ఎలాంటి వివాదాలు లేని కోరుట్ల శివారులోని 30 ఎకరాల భూమి నవోదయ విద్యాలయ సమితి పేరుపై బదలాయింపు చేసుకోవాలని సూచించారు అదేవిధంగా శాశ్వత తాత్కాలిక భవనాల్లో రోడ్లు నీరు విద్యుత్ టెలి కమ్యూనికేషన్ లాంటి ప్రాథమిక సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని లేఖలో పేర్కొన్నారు ఈ విద్యా సంవత్సరం నుండి విద్యా సంస్థ తాత్కాలిక భవనంలో ప్రారంభమయ్యేందుకు అవసరమైన మరమ్మతుల పనుల స్థితిపై నివేదిక అందజేయాలని జవహర్ నవోదయ విద్యాలయ చొప్పదండి (కరీంనగర్) ప్రిన్సిపాల్ ను ఆదేశించారు నవోదయ విద్యా సంస్థను మంజూరు చేయడంతో పాటు ఈ సంవత్సరం నుండే తరగతులు ప్రారంభమయ్యేలా చొరవ తీసుకోవడం పట్ల కోరుట్ల పట్టణ శాఖ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు బింగి వెంకటేష్ ఆధ్వర్యంలో నవోదయ విద్యాలయ అడ్మిషన్స్ రేపటి నుండి ప్రారంభం కాబోతున్నా సందర్భంగా నవోదయ పాఠశాల కోరుట్లలో ఏర్పాటు చేయడానికి కృషి చేసిన భారత ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి నిజామాబాద్ పార్లమెంటు సభ్యులు ధర్మపురి అరవింద్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు ఈకార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జగిత్యాల అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు ఓబిసి మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు రుద్ర శ్రీనివాస్ జిల్లా పదాధికారు వడ్డేపల్లి శ్రీనివాసన్ తిరుమల వాసు కస్తూరి లక్ష్మి నారాయణ పట్టణ ప్రధాన కార్యదర్శి ఇట్యాల నవీన్ కుమార్ చెట్లపెల్లి సాగర్ ఉపాధ్యక్షులు ఎర్ర రాజేందర్ వల్లాజీ నగేష్ మాజీ కాన్సిలర్లు మాడవేణి నరేష్ పెండెం గణేష్ సీనియర్ నాయకులు చిరుమల్ల ధనుంజయ్ తునికి భాస్కర్ జక్కుల జగదీశ్వర్ పోతుగంటి శ్రీనివాస్ కిసాన్ మోర్చా అధ్యక్షులు ఎలల నారాయణరెడ్డి దళిత మోర్చ అధ్యక్షులు బెక్కం అశోక్ బూత్ అధ్యక్షులు తోట దుర్గ ప్రసాద్ తాహిర్ తోట రాజేశం గజ్జి రంజిత్ భారతీయ జనతా యువమోర్చా కోరుట్ల పట్టణ కలాల సాయి చందు దమ్మ సంతోష్ లోకేష్ ప్రశాంత్ అజయ్ పట్టణ బూత్ అధ్యక్షులు శక్తి కేంద్రం ఇన్చార్జిలు భారతీయ జనతా పార్టీ భారతీయ జనతా యువమోర్చా వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

రైతులను ఆదుకోవడమే బిఆర్ఎస్ పార్టీ లక్ష్యం.

-హైకోర్టు ఉత్తర్వులు కాంగ్రెస్ పార్టీకి చెంపపెట్టులాంటిది.
-న్యాయం ధర్మం పాలకవర్గం వైపే ఉన్నది.
-బాధ్యతలు స్వీకరించిన పర్సన్ ఇంచార్జ్ చైర్మన్ పాలకవర్గం.

ఖానాపురం మే 29 (వుదయం ప్రతినిధి) ఆరుగాలం కష్టపడి పంటలు పండించే రైతులను ఆదుకోవడమే బిఆర్ఎస్ పార్టీ లక్ష్యం అని నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పర్సన్ ఇంచార్జ్ చైర్మన్ గుగులోతు రామస్వామినాయక్ మండల రైతులకు నాయకులకు తెలిపారు. మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం ఆవరణలోని బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు మండల పార్టీ అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకటనరసయ్య పార్టీ నాయకులతో కలిసి కార్యాలయం ఆవరణలో సమావేశం ఏర్పాటు చేసి హైకోర్టు ఉత్తర్వుల ఆదేశా అనుసారం నాయకుల సమక్షంలో పర్సన్ ఇంచార్జ్ చైర్మన్ తోపాటు పర్సన్ ఇంచార్జ్ పాలక వర్గ ప్రమాణస్వీకారం నిర్వహించి అనంతరం పర్సన్ ఇంచార్జ్ చైర్మన్ గూగులోతు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 921 సహకార సంఘలు ఉండగా గత పాలకవర్గాన్నే పర్సన్ ఇంచార్జ్ చైర్మన్లను డైరెక్టర్లను రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయగా రాష్ట్రవ్యాప్తంగా 921 సహకార సంఘాలు ఉండగా ఇందులోని ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఐదు సహకార సంఘాల మాత్రమే నియోజకవర్గ ఎమ్మెల్యే మాధవరెడ్డి ప్రోద్బలంతో ఐదు సంఘాలను పక్కకు పెట్టి మిగిలిన 916 సహకార సంఘాలకు పర్సన్ ఇంచార్జ్ చైర్మన్లను డైరెక్టర్లను కొనసాగించాలని జీవో రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయగా ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఐదు సంఘాల ఆపడం కాంగ్రెస్ పార్టీ అవివేకమని ఆయన ఆవేదన వ్యక్తం చేస్తూ, కాంగ్రెస్ పార్టీకి హైకోర్టు చెంపపెట్టులాంటి తీర్పు ఇచ్చిందని గుర్తు చేశారు. ధర్మం న్యాయ పాలకవర్గం వైపు ఉందని పర్సన్ ఇంచార్జ్ చైర్మన్ తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఖానాపురం సొసైటీ ప్రథమ స్థానంలో ఉందని గుర్తు చేస్తూ అలాంటి సొసైటీ పాలకవర్గాన్ని రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులు కాంగ్రెస్ పార్టీ అండదండలతో నియోజకవర్గ ఎమ్మెల్యే ఆపివేయడం సిగ్గుచేయడానికి తెలుపుతూ, పాలకవర్గాన్ని హైకోర్టు గుర్తించి ప్రభుత్వ జీవో ప్రకారం యధావిధిగా కొనసాగించాలని ఉత్తర్వులు జారీ చేయడం కాంగ్రెస్ పార్టీకి నియోజకవర్గ ఎమ్మెల్యేకు చెంపపెట్టులాంటి తీర్పు హైకోర్టు ఇవ్వడం హర్షదాయకమని తెలుపుతూ, ఉమ్మడి వరంగల్ జిల్లా ఓడిసిఎంఎస్ చైర్మన్ ఆధ్వర్యంలో మండల రైతులకు యూరియాలో ఎలాంటి కొరత ఇప్పటివరకు లేదని తెలుపుతూ అలాగే గత ఐదు సంవత్సరాలుగా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఎలాంటి ఇబ్బందులు పడలేదని తెలుపుతూ ప్రస్తుత కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు కాక రైతులు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సొసైటీకి లాభాలు వస్తున్నాయని దురాశతో అధికారాన్ని అడ్డం పెట్టుకొని నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి కాంగ్రెస్ పార్టీ నాయకులు గుర్తింపు లేని సంఘాలకు కొనుగోలు కేంద్రాలను అంటగట్టి రైతులను ఇబ్బందులకు చేస్తున్నారని తెలుపుతూ, సహకార సంఘాలను కాపాడే అధికారి కాంగ్రెస్ పార్టీ నాయకులకు తొత్తుగా మారి గుర్తింపు లేని సంఘాలకు కొనుగోలు కేంద్రాలను మంజూరు ఇచ్చి రైతులను నానా ఇబ్బందులు గురి చేస్తున్నారని తెలుపుతూ, నియోజకవర్గ ఎమ్మెల్యే అండదండలతో. బ్లాక్ అధ్యక్షుడికి ఒక కొనుగోలు కేంద్రం మంజూరు, మండల పార్టీ అధ్యక్షుడికి ఒక కొనుగోలు కేంద్ర%శ% మంజూరు, గ్రామ పార్టీ అధ్యక్షుడికి కొనుగోలు కేంద్రం మంజూరు చేయడం సిగ్గుచేటు అన్నారు. కనీస పరిజ్ఞానం లేని సంఘాలకు నాయకులకు కొనుగోలు కేంద్రం మంజూరు చేయడంతోనే రైతులు నానా ఇబ్బందులకు గురి అవుతున్నారని తెలుపుతూ, సొసైటీలకు వచ్చే లాభాలను కాంగ్రెస్ పార్టీ నాయకులకు పంచిపెట్టడం సిగ్గుచేటు అన్నారు. గత ప్రభుత్వం హయాంలో 10 సంవత్సరాల అనుభవం ఉన్న సంఘాలకు మాత్రమే కొనుగోలు కేంద్ర మంజూరు చేసి రైతుల వరి ధాన్యం కొనుగోలు చేసే విధంగా చర్యలు చేపట్టిందని గుర్తు చేశారు. అనంతరం నూతనంగా ప్రమాణం చేసిన పర్సన్ ఇంచార్జ్ డైరెక్టర్లు నూతన పర్సనల్ పర్సన్ ఇన్చార్జ్ చైర్మన్ కు పూలబోకే అందించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నూతనంగా విధుల్లో చేరిన సొసైటీ పర్సన్ ఇన్చార్జి డైరెక్టర్లు వేములపల్లి సునీత, నీలం సాంబయ్య, ఆబోతు అశోక్, బత్తిని భాగ్యమ్మ, భాషబోయిన రాజు, మేకల కుమారస్వామి, బద్దె తిరుపతి, గంగాధరి రమేష్, అన్నమనేని రవీందర్ రావు, సొంటి లక్ష్మణ్ తోపాటు నాయకులు మర్రి రామస్వామి, కాసా ప్రవీణ్ కుమార్, భూక్య వెంకన్న, గూగులోతు సుమన్, వల్లే సోమయ్య, చెంచుల కృష్ణ, మాచర్ల కొమ్మలు, పరుచూరి నరేంద్ర, మేడి సమ్మయ్య, బంధారపు శ్రీనివాస్, మచ్చిక అశోక్ గౌడ్, బుస అశోక్ యాదవ్, మేడిద కుమార్, బాలునాయక్ తదితరులు పాల్గొన్నారు

మృతదేహానికి శ్రద్ధాంజలి ఘటించిన మాజీ ఎంపీపీ వేములపల్లి.

ఖానాపూరశీ 29 (వుదయం ప్రతినిధి) మండలంలోని రాగంపేట గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ భూక్యా రెడ్యానాయక్(68) అనారోగ్యంతో మృతి చెందగా మృతదేహాన్ని మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు సందర్శించి మృతదేహంపై పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్,మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకటనరసయ్య, నాయకులు భాషబోయిన ఐలయ్య, దుగ్యాల రాజేశ్వర్ రావు, గుండం రామకృష్ణ, గుగులోతు కిషన్, గుగులోతు రమేష్, భూక్య జితేందర్, ఎల్లయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

1993- 94 పూర్వ విద్యార్థుల సమ్మేళనం.

ఖానాపురం 29 (వుదయం ప్రతినిధి) మండలంలోని బుధరావుపేట గ్రామంలోని హైస్కూల్లోని 1993- 94 పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. అనంతరం పూర్వ విద్యార్థులు ఒకరినొకరు పరిచయం చేసుకొని ఎవరెవరు ఏ హోదాలో స్థిరపడ్డారో గుర్తు చేసుకుని పాత జ్ఞాపకాల గుర్తు చెసుకొని పలు విషయాలను చర్చించుకున్నారు. అనంతరం అప్పటి గురువులను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సోమయ్య, ప్రభాకర్ రావు, సూర్యనారాయణ, బెంజిమెన్, సమ్మయ్య, వెంకట్రావు, నరసయ్య, 1993- 94 పూర్వ విద్యార్థులు 62 మంది పాల్గొన్నారు.

25 లక్షలతో అభివృద్ధి పనులకు భూమి పూజ...

ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్

జగిత్యాల మే 29 (వుదయం ప్రతినిధి) జగిత్యాల పట్టణ 7, 8వ వార్డులలో 25 లక్షలతో అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని జగిత్యాల పట్టణాన్నీ గతంలో కన్నా రెట్టింపు నిధులతో అభివృద్ధి చేశామని ప్రణాళిక ప్రకారం చట్ట బద్ద అనుమతులతో నిర్మాణాలు చేపట్టాలన్నారు మౌలిక సదుపాయాలు కల్పన ద్వారానే పట్టణం అభివృద్ధి చెందుతుందని జిల్లా గా ఏర్పడ్డ తర్వాత పట్టణం నలువైపులా విస్తరించడం జరిగిందని చుట్టూ పక్కల గ్రామాల శివారు ప్రాంతాలు పట్టణంలో కలపడం జరిగిందన్నారు పట్టణ పరిశుభ్రత అభివృద్ధి విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదన్నారు ఉమ్మడి జిల్లాలో అత్యధిక నిధులు జగిత్యాల కు మంజూరు చేయటం జరిగిందని అభివృద్ధి ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో కలిసి పని చేస్తున్నానన్నారు ఈ కార్యక్రమంలో కమిషనర్ స్పందన మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ గిరి నాగభూషణం మాజీ కౌన్సిలర్ లు మల్లవ్వ తిరుమలయ్య రేణుక మొగిలి మాజీ కో ఆప్షన్ సభ్యులు శ్రీనివాస్ డిఈ నాగేశ్వర్ ఏఈ అనిల్ మొప్మా ఏఓ శ్రీనివాస్ మాజీ కౌన్సిలర్ లు వార్డు నాయకులు తదితరులు పాల్గొన్నారు

భారతదేశ చరిత్రలోనే వరి సాగులో తెలంగాణ నంబర్ వన్...

అత్యంత పకడ్బందీగా వరి ధాన్యం కొనుగోలు...
ఎప్పటికప్పుడు రైతులకు డబ్బుల చెల్లింపులు...
అర్హులైన పేదలకే ఇందిరమ్మ ఇండ్లు అందిస్తాం...
అనర్హులకు అందిస్తే అధికారులపై చర్యలు తప్పవు...
కరీంనగర్ ఉమ్మడి జిల్లా సర్వతముఖాభివృద్ధికి కట్టుబడి ఉన్నాం...
ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలను పకడ్బందీగా అమలు చేయాలి...
ఆధునిక పద్ధతుల ద్వారా మేజర్ ప్రాజెక్టు ల డి- సిల్టేషన్ ప్రక్రియ...
పెండింగ్ ప్రాజెక్టులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తాం...
60 లక్షల ఎకరాలలో 130 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం పండింది...
గతం కంటే నాలుగు రెట్లు అధికంగా రైతులకు ధాన్యం డబ్బుల చెల్లింపులు...
వానాకాలం ముందస్తు సాగు రైతులను సన్నద్ధం చేయాలి..
వానాకాలం పంట సాగుకు ఎరువులు, విత్తనాల కొరత రాకుండా పకడ్బందీగా వ్యవహరించాలి...
ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్చార్జి మంత్రి ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి...
ఇందిరమ్మ ఇళ్లు భూ భారతి ధాన్యం కొనుగోలు వానకాలం పంటల సాగు సన్నద్ధతపై ఉమ్మడి కరీంనగర్ జిల్లా కలెక్టర్లతో సుదీర్ఘంగా సమీక్ష...
ఆయా అంశాలపై పూర్తి వివరాల సేకరణ...
సమస్యల పరిష్కారానికి సూచనలు సలహాలు...
హాజరైన మంత్రులు దుద్దిల్ల శ్రీధర్ బాబు పొన్నం ప్రభాకర్

జగిత్యాల మే 29 (వుదయం ప్రతినిధి) గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనూ పండని విధంగా అత్యధికంగా దేశ చరిత్రలోనే తెలంగాణ వరి సాగులో నంబర్ వన్ గా నిలిచిందని రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి కరీంనగర్ ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రి ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు కాలేశ్వరం సుందిళ్ల అన్నారం మేడిగడ్డ బ్యారేజీ లో నుంచి చుక్క నీరు రాకున్నా అధికారుల సహకారం ప్రభుత్వం చేపట్టిన పకడ్బందీ చర్యల వల్ల అత్యధికంగా వరి సాగైందని పేర్కొన్నారు ప్రజా సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంక్షేమ పథకాలను పకడ్బందీగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు గురువారం ఇందిరమ్మ ఇళ్లు భూ భారతి ధాన్యం కొనుగోలు వానాకాలం పంటల సాగు సన్నద్ధతపై కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ లోని ఆడిటోరియంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జి మంత్రి పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి ఉమ్మడి జిల్లా కలెక్టర్లు ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమీక్ష సమావేశంలో రాష్ట్ర బీసీ సంక్షేమ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుదిళ్ళ శ్రీధర్ బాబు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పెద్దపెల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు రామగుండం ఎమ్మెల్యే ఠాకూర్ మక్కాన్సింగ్ ఎమ్మెల్సీలు మల్కా కొమరయ్య చిన్నమైలు అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం భూ భారతి వరి ధాన్యం కొనుగోళ్లపై దాదాపు నాలుగు గంటల పాటు మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్చార్జి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ లో ఎస్సారెస్పీ నీటి విడుదల ప్రణాళికలో స్థానిక ఎమ్మెల్యే ఎంపి లను భాగస్వామ్యం చేస్తామని అన్నారు ఎస్సారెస్పీ ప్రాజెక్టు సామర్థ్యం సిల్ట్ కారణంగా తగ్గిందని రాష్ట్ర ప్రభుత్వం పాలసీ ప్రకారం ఎస్సారెస్పీ రిజర్వాయర్ పూడికతీత డీ సిల్టేషన్ ఆధునిక పద్ధతుల్లో పూర్తి చేసి పూర్వపు సామర్థ్యం తీసుకొని వస్తామన్నారు అదే విధంగా కడెం ప్రాజెక్టు తో పాటు ఇతర ప్రాజెక్టుల్లో సిల్ట్ తొలగించేందుకు అత్యాధునిక పద్ధతులను వినియోగిస్తామని పేర్కొన్నారు ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా కాలువలు తూములు ఓటి మరమ్మత్తు పనులు ఓ అండ్ పి క్రింద పూర్తి చేయాలన్నారు ఇందుకు సంబంధించి సాగునీటి పారుదల శాఖ అధికారులు తక్షణమే ప్రతిపాదన రూపొందించాలని వాటికి సంబంధించిన నిధులు వెంటనే మంజూరు చేస్తామని తెలిపారు కరీంనగర్ జిల్లా సర్వతో ముఖాభివృద్ధికి ప్రత్యేకంగా కృషి చేస్తానని ఇందుకు మంత్రులు శ్రీధర్ బాబు పొన్నం ప్రభాకర్ సాకారంతో ముందుకు వెళ్తానని ప్రకటించారు 28 మే నాటికి యాసంగి పంట కొనుగోలు కోసం రైతులకు రాష్ట్రంలో దాదాపు 13 వేల కోట్లు చెల్లించామని గత ప్రభుత్వ హయాంలో ఇదే సమయం 2023 సంవత్సరానికి 3 వేల 500 కోట్లు మాత్రమే చెల్లించారని మంత్రి ఉత్తమ్ తెలిపారు ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో రైతులకు మనం 2 వేల 782 కోట్ల చెల్లిస్తే 2023 లో 538 కోట్లు మాత్రమే చెల్లించారన్నారు ప్రజా ప్రభుత్వం 28 మే నాటికి 67 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తే 2023 లో 46 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే కోనుగోలు చేసిందని పేర్కొన్నారు సింగరేణి భూముల సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు బండ్ల వాగు ఎత్తిపోతల పథకాన్ని వారం రోజులలో ప్రారంభిస్తామని పాలకుర్తి ఎత్తిపోతల పథకం పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణ పనులకు ప్రభుత్వం సానుకూలంగా ఉందని తెలిపారు నీరు అందుబాటులో ఉండి తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టుకు సాగునీరు అందించే ప్రాజెక్టులను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేస్తామన్నారు యాసంగి సీజన్ లో తెలంగాణ రాష్ట్రంలో 60 లక్షల ఎకరాల్లో 130 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండిందని స్వతంత్ర భారతదేశంలో ఎక్కడ కూడా ఇంత పెద్ద ఎత్తున ధాన్యం సాగు జరగలేదన్నారు దేశంలో వరి పండిస్తున్న రాష్ట్రాల్లో తెలంగాణ మొదటి స్థానంలో ఉందన్నారు ప్రాజెక్టులలో ఉన్న నీళ్లు సమర్థవంతంగా వినియోగించడం వల్ల పెద్ద ఎత్తున పంటలు పండాయన్నారు సాగునీటిని పొదుపు క్రమంగా వాడటం వల్లే పెద్ద ఎత్తున పంటలు పండుతున్నాయని పేర్కొన్నారు యాసంగి వంట సన్న రకాల వడ్లను బాయిల్డ్ రైస్ గా మార్చేందుకు ప్రభుత్వం రైస్ మిల్లులో ప్రతిపాదనలు ఆమోదిస్తుందన్నారు ఈ ప్రణాళిక అమలుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తోను చర్చిస్తామని తెలిపారు నీటి పారుదల శాఖ పరిధిలో 1100 ఇంజనీర్లు 1800 మంది లష్కర్లను నియమించామన్నారు సాగునీటి పారుదల శాఖను పూర్తిగా రక్షణ చేశామని తెలిపారు గత టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సాగునీటి శాఖను పూర్తిగా నిర్వీర్యం చేశారని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే సాగునీటి శాఖను సమగ్రంగా ప్రక్షాళన చేశామని స్పష్టం చేశారు రోళ్ళ వాగు ప్రాజెక్టు అటవీ అనుమతులు వచ్చేలా జగిత్యాల జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా పర్యవేక్షించాలని అందుకోసం అవసరమైన ఉన్నతాధికారులతో నిత్యం సంప్రదింపులు జరపాలని ఆదేశించారు ఆయా జిల్లాల కలెక్టర్లు రైతులు ఇబ్బందులు పడకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని తమ ప్రభుత్వం కొనుగోలు చేసి తీరుతుందని పేర్కొన్నారు నారాయణపురం రిజర్వాయర్ కొండగట్టు ఎత్తిపోతల పథకం కలికోట సూరమ్మ ప్రాజెక్టు లను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తామన్నారు ప్రజా సంక్షేమ కార్యక్రమాల అమలులో రాజకీయాలు ఉండవని మంత్రి తెలిపారు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల అమల్లో ప్రతిపక్ష ప్రజా ప్రతినిధుల అభిప్రాయాలను కూడా తీసుకుంటామని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి చెప్పారు రాజకీయాలు అతీతంగా తెలంగాణ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు

ఉద్యమకారులను పట్టించుకోండి

చెన్నరావుపెట మే28(వుదయం ప్రతినిధి): గత 2023 అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో తెలంగాణ ఉద్యమకారులకు పెన్షన్ సౌకర్యం కల్పిస్తామని 6 గ్యారంటీల అమలులో హామీలు ఇవ్వడం జరిగింది తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉద్యమకారులు కాంగ్రెస్ పార్టీ విజయంలో పోషించడం జరిగింది మీరు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ప్రజా ప్రభుత్వంగా పనిచేస్తున్నందుకు ధన్యవాదములు అదే విధంగా తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాము ఉద్యమకారుల రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్ గారి ఆధ్వర్యంలో1 ఏర్పాటు చేసి తెలంగాణ ఉద్యమకారులకు గుర్తించి గుర్తింపు కార్డులు జారీ చేయాలి
2 ఉద్యమకారులకి 25 వేల గౌరవ వేతనం ప్రకటించగలరని కోరమైనది
3 రాజీవ్ యువ వికాస్ దానిలో 20% కేటాయించాలి
4 ఇందిరమ్మ ఇండ్లుఉద్యమకారులకు ప్రకటించాలి
ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు
నందగిరి రజినీకాంత్
జిల్లా ఉపాధ్యక్షులు మండల ఇన్చార్జి
మల్లాడి వీరారెడ్డి
మండల అధ్యక్షులు

ఉప్పు నూతల లింగమూర్తి
జిల్లా ప్రధాన కార్యదర్శి
కౌడగాని రాజ వీరు
మండల ప్రధాన కార్యదర్శి
మేడిద లక్ష్మణ్
బానోతు గణేషు తదితరులు పాల్గొన్నారు

మావోయిస్టు పార్టీకి మరో ఎదురుదెబ్బ..

కుంజాం హిడ్మా అరెస్టు

భువనేశ్వర్ మే 29 : మావోయిస్టు పార్టీకి మరో ఎదురుదెబ్బ తగిలింది. మావోయిస్టు అగ్రనేత నంబాల కేశవరావు ఎన్‌కౌంటర్ అయిన ఘటన మరువక ముందే.. మరో కీలక నేతను ఒడిశా పోలీసులు అరెస్టు చేశారు. ఛత్తీస్‌గఢ్ బీజాపూర్ జిల్లాలోని జనగూడకు చెందిన కుంజాం హిడ్మాను అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఒడిశా పోలీసులు, డిస్ట్రిక్ట్ వాలంటరీ ఫోర్స్ బృందాలు ప్రత్యేక ఆపరేషన్ చేపట్టాయి. ఈ క్రమంలో బోయిపరిగూడ పోలీసు స్టేషన్ పరిధిలోని పెటగూడ గ్రామ సమీపంలోని అడవుల్లో హిడ్మాను పోలీసులు అరెస్టు చేశారు. ఈ ప్రాంతంలో మావోయిస్టులు సంచరిస్తున్నారని పక్కా సమాచారం అందడంతోనే.. పోలీసులు అక్కడ కూంబింగ్ నిర్వహించినట్లు ఉన్నతాధికారులు పేర్కొన్నారు.కూంబింగ్ నిర్వహిస్తుండగా పోలీసులకు మావోయిస్టులు తారసపడ్డారు. దీంతో మావోయిస్టులకు, పోలీసు బలగాలకు మధ్య ఎదురుకాల్పులు చోటు చేసుకున్నాయి. అయితే చాలా మంది మావోయిస్టులు అక్కడ్నుంచి పారిపోయారు. మావోయిస్టు కుంజాం హిడ్మా మాత్రం అక్కడున్న చెట్ల పొదల్లో తలదాచుకున్నాడు. పోలీసులు అతన్ని అదుపులోకి తీసుకున్నారు. ఆ తర్వాత అతను హార్డ్‌కోర్ మావోయిస్టు హిడ్మా అని పోలీసుల విచారణలో తేలింది.కుంజాం హిడ్మా ప్రస్తుతం ఏరియా కమిటీ మెంబర్‌గా కొనసాగుతున్నారు. హిడ్మా నుంచి ఏకే 47 రైఫిల్, 35 రౌండ్ల బుల్లెట్లు, 27 ఎలక్ట్రానిక్ డిటోనేటర్స్, 90 నాన్ ఎలక్ట్రిక్ డిటోనేటర్స్, 2 కేజీల గన్ పౌడర్, రెండు స్టీల్ కంటైనర్స్, రెండు రేడియోలు, ఒక ఇయర్ ఫోన్, వాకిటాకీ, బ్యాటరీ, రెండు కత్తులు, గొడ్డలి, నాలుగు టార్చ్ లైట్లు, ఒక పాలిథీన్ కవర్, మావోయిస్టు సాహిత్యానికి సంబంధించిన పుస్తకాలు లభించినట్లు పోలీసులు పేర్కొన్నారు.